పదోతరగతి తెలుగు

(తెలంగాణ – కొత్తసిలబస్)

# 3. వీర తెలంగాణ

## పాఠంలోని ముఖ్యాంశాలు (Bullet Points)

- తెలంగాణా తల్లి ఊదిన శంఖధ్వనులు ఈ భూమండలమంతా ప్రతిధ్వనించాయి.
- తెలంగాణా గొప్పదనపు విశేషాలు కొన్ని తరాల వరకు దుర్మార్గుల చేతుల్లో చిక్కుకున్నాయి.
- నిజాం నవాబు గర్వం అణిచేలా కోటి మంది తెలుగు పిల్లలను వజ్రాయుధంలా తెలంగాణా తల్లి తయారుచేసింది.
- తెలంగాణాలో గడ్డిపోచ కూడా కత్తి పట్టి ఎదిరించింది.
- తెలంగాణా స్వాతంత్ర్య పోరాటం సముద్రం మాదిరిగా ఉప్పొంగింది.
- తెలంగాణా పిల్లలు వారిలోని విప్లవాత్మకమైన కదలికలను పోనీయక ఉజ్జ్వల, కాంతిమంతుడైన సూర్యుడిని పిలిచి దేశమంతా కొత్త కాంతి సముద్రాలను నింపారు.
- తెలంగాణా ప్రజలు వీరులే కాదు. న్యాయం తెలిసిన పరోపకారులు. వారంతా తెలుగు వీరులు.
- మతం అనే పిశాచి క్రూరమైన కోరలతో తెలంగాణ నేలను ఆక్రమించి ప్రజల గొంతులు కోసింది. బతుకే భారమైన కూడా తెలంగాణ వారు తెలుగుదనాన్ని కోల్పోలేదు.
- కాకతీయుల కంచు గంట మోగినప్పుడు శత్రువులు కలవరపడ్డారు. రుద్రమ పరాక్రమించినప్పుడు తెలుగు జెండాలు ఆకాశంలో రెపరెపలాడాయి.
- కాపయ్య నాయకుడి విజృంభణకు శత్రువుల గుండెలు ఆగాయి. చాళుక్యరాజుల పాలనకు జయ జయ ధ్వనులు మోగాయి.
- ఆనాటి నుంచి నేటి వరకు తెలంగాణా శత్రువుల దొంగ దెబ్బలకు ఓడలేదు.
- తెలంగాణా శ్రావణమాసంలోని మేఘంలా గంభీరమైన గర్జనలతో ముందుకు సాగుతూ ఉంది.

## పరీక్షలో రాదగిన ప్రశ్నలు

**1.** వీర తెలంగాణ పాఠ్య భాగ సారాంశాన్ని సొంత మాటల్లో రాయండి.

**2.** “తెలంగాణమ్మున గడ్డిపోచయును సంధించెన్ కృపాణమ్ము” అని దాశరథి ఎందుకన్నాడు?

**3.** కింది పద్యాన్ని పూరించి భావం రాయండి.

తల్లీ నీ ప్రతిభా ............ సంధ్యాభానువేతెంచెడిన్

**4.** తెలంగాణలో జరిగిన ఉద్యమం గురించి నీకేమి తెలుసు?

**5.** వీర తెలంగాణ పాఠ్యాంశ రచయిత దాశరథి కృష్ణమాచార్యుల రచనా శైలిని వివరించండి.

**6.** మీకు తెలిసిన తెలంగాణ ఉద్యమకారుల గురించి రాయండి.

## పరీక్షలో రాదగిన భాషాంశాలు

### పదజాలం

**అర్థాలు**

లంఘించు = దూకు

రివాజు = సంప్రదాయం

మహారవం = పెద్ద చప్పుడు

వార్ధి = సముద్రం

వైభాతికం = ప్రాతఃకాలానికి సంబంధించింది

**నానార్థాలు**

ఆశ = కోరిక, దిక్కు

అభ్రం = మేఘం, ఆకాశం

**పర్యాయ పదాలు**

కృపాణం = కత్తి, ఖడ్గం

జలధి = వార్ధి, సముద్రం

**వ్యుత్పత్త్యర్థం**

జలధి = జలములు దీనిచే ధరించబడును (సముద్రం)

ప్రకృతి = వికృతి

యోధులు = జోదులు

సముద్రం = సంద్రం

కార్యం = కర్జం

### వ్యాకరణం

**విడదీసి సంధి పేరు రాయండి.**

**అ.** దిశాంచలం

**జ:** దిశ + అంచలం = సవర్ణదీర్ఘ సంధి

**సూత్రం:** అ, ఇ, ఉ, ఋ లకు అవే అచ్చులు పరమైతే దీర్ఘాలు ఏకాదేశమవుతాయి.

**ఆ.** జగమెల్ల

**జ:** జగము + ఎల్ల = ఉకార సంధి

**సూత్రం:** ఉత్తునకు అచ్చుపరమైతే సంధి నిత్యం

**విగ్రహవాక్యాలు రాసి సమాసం పేరు రాయండి.**

అ. కళ్యాణ గంటలు – కళ్యాణం కొరకు గంటలు (చతుర్థీ తత్పురుష సమాసం)

ఆ. తెలంగాణ రాష్ట్రం – తెలంగాణ అనే పేరు గల రాష్ట్రం (సంభావన పూర్వపద కర్మధారయ సమాసం)

ఇ. మతపిశాచి – మతం అనెడి పిశాచి (రూపక సమాసం)

**కింది వాక్యంలోని అలంకారాన్ని గుర్తించి సమన్వయం చేయండి.**

అ. వీరు వీరుల్ పరార్థుల్

జ: పైవాక్యంలో వీరు, వీరు అనే పదాలను వెంట వెంటనే అర్థ భేదంతో ప్రయోగించారు. అందువల్ల పైవాక్యంలో 'ఛేకానుప్రాస' అలంకారం ఉంది.

**ఛేకానుప్రాస**

ఒక వాక్యంలో హల్లుల జంట అర్థ భేదంతో వెంట వెంటనే వస్తే దాన్ని 'ఛేకానుప్రాస' అలంకారం అంటారు.

**రచయిత : జి.అంజాగౌడ్**

www.eenadupratibha.net
www.eenadupratibha.net